సరళ మైన రామాయణాన్ని అందించిన మొల్ల



మొల్ల చిత్రపటానికి నివాళులర్పించిన జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు

ముషీరాబాద్, మార్చి 28:అత్యంత సరళీకరణతో రామాయణాన్ని అందించిన కవయిత్రి మొల్ల అని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధుర స్మృతులతో భాగంగా కవయిత్రి ఆతుకూరి మొల్ల సంస్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాయకుడు త్రినాథరావు, గుది బండి వెంకటరెడ్డి, శంకరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలి

కవాడిగూడ, మార్చి 28 :త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ముషీరాబాద్ నియోజకవర్గం మాదిగ జేఏసీ అధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 12శాతం ఉన్న మాదిగలకు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాల్సిందేనన్నారు. తక్కువ జనాభా కలిగిన కులాలకు మంత్రి పదవులు ఎక్కువ ఇవ్వడం సరికాదన్నారు. మాదిగలకు నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో జనహిత ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, ఆశ్రయ హోమ్, రెయిన్‌బోహోమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వివిధ విభాగాల వైద్యులు ప్రజలకు పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. లింగాని శ్రీనివాస్, సత్తయ్య గౌడ్, మహమ్మద్, మల్లేశ్, దేవయ్య, రాజు పాల్గొన్నారు.

– అడ్డగుట్ట, మార్చి 28

బీఏ లాంగ్వేజెస్ పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ తెలిపారు. బీఏ లాంగ్వేజెస్ మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాలల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు. ఈ రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపరుకు రూ.500చొప్పున చెల్లించి వచ్చే నెల 2వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో వచ్చే నెల 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పరీక్ష జవాబుపత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000చొప్పున చెల్లించి వచ్చే నెల 4వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

బల్మూరి వెంకట్ నోరు అదుపులో పెట్టుకో..

డాక్టర్ కందుల మధు

ఉస్మానియా యూనివర్సిటీ: ఎమ్మెల్సీ కవితపై యువజన కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఓయూ జేఏసీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కందుల మధు తీవ్రంగా ఖండించారు. బిడ్డా.. బల్మూరి వెంకట్ నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. బీసీల పక్షాన పోరాడుతున్న కవితక్కపై ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి జిమ్మిక్కులు చేస్తోందని దుయ్యబట్టారు. బీసీ బిల్లుపై పోరాడిన ఘనత కవితక్కకు రావటాన్ని ఓర్వలేని నాయకులు బల్మూరి లాంటి వాళ్లతో దిగజారిన మాటలు మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. వారు తమ వైఖరిని మార్చుకోకపోతే అదే రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు.

సీతారాముల కల్యాణం పర్వాట్ల పరిశీలన

బన్సీలాల్ పేట్, మార్చి 28:ముషీరాబాద్ చౌరస్తాలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్ 6వ తేదీన జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని శుక్రవారం దేవాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. సమన్వయ సమావేశంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది కూడా ఆరుబయటే భక్తుల సమక్షంలో స్వామివారి కల్యాణం జరపాలని నిర్ణయించినట్టు తెలిపారు. కార్పొరేటర్ హేమలత, ఆలయ ఈవో సత్యమూర్తి, చిలకలగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి, చికడపల్లి ట్రాఫిక్ ఎస్ ఐ యాదగిరి, జిహెచ్‌ంసి డిప్యూటీ ఈఈ , బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాజు, దేవాలయం మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దాతలు పరిశీలించారు. రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రించాలని,అధికారులను కోరారు.

అధికారులకు సహకరిస్తూ వ్యాపారాలు చేసుకోవాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానపత్రిక అందజేసిన మల్లికార్జునస్వామి దేవాలయ కమిటీ సభ్యులు

బేగంపేట్, మార్చి 28: ఫుట్‌పాత్ వ్యాపారులు అధికారులకు సహకరిస్తూ ఫుట్‌పాత్ వ్యాపారాలు నిర్వహించుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు.స్ట్రీట్ వెండర్స్ పట్ల అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ తమ వైఖరిని మార్చుకోవాలని కోరారు. శుక్రవారం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని మినిస్టర్ రోడ్ పీజీ రోడ్డు సింధీకాలనీలకు చెందిన పలువురు ఫుట్‌పాత్ వ్యాపారులు, స్ట్రీట్ వెండర్స్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి వారి సమస్యలను వివరించారు. జీహెచ్ఎంసీ అధికారులు తమ వ్యాపారాలకు అనుమతిస్తున్న కూడా ట్రాఫిక్ సమస్యల పేరుతో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమకు జీవనాధారం లేకుండా చేస్తే మా కుటుంబాలను ఎట్లా పోషించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఆదేశించారు. అంతా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా వివిధ రకాల చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వ్యాపారులకు అవసరమైన సూచనలు, జాగ్రత్తలు చెప్పాలి.. కానీ వ్యాపారాలే చేయకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. ట్రాఫిక్ అధికారులకు పలుమార్లు ఎమ్మెల్యే సూచించినా ట్రాఫిక్ అధికారులు వారి వైఖరిని మార్చుకోకపోవడంపై ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తోపాటు వ్యాపారులు కూడా మండిపడుతున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, రాంగోపాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు టౌన్ వెండింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఉగాది ఉత్సవాలకు తలసానికి ఆహ్వానం

బన్సీలాల్‌పేట్, మార్చి 28 : భోలక్ పూర్‌లోని మల్లికార్జునస్వామి దేవాలయంలో ఉగాది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన దేవాలయ చైర్మన్ జి.శ్రీరాములు ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ దేవాలయంలో ఉగాది పండగ రోజున ప్రత్యేక పూజలు జరుగుతాయని, మూడు రోజులపాటు ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ఎమ్మెల్యే తలసాని వారికి సూచించారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, నాయకుడు నామాల ప్రేమ్ కుమార్, దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు లక్ష్మి, వెంకట్ బాబు, లక్ష్మీనారాయణ, పురోహితుడు శివానంద్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ముఠా జయసింహ

చిక్కడపల్లి, మార్చి 28: తాగునిటి సమస్యలు పరిష్కరించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నమని బీఆర్ఎస్ యువనాయకుడు ముఠా జయసింహ అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశాల మేరకు ముఠా జయసింహ శుక్రవారం గాంధీనగర్ డివిజన్లోని సంజీవయ్యనగర్ బస్తీలో నూతన తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజవర్గం పరిధిలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, నాయకులు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, పున్న సత్యనారాయణ సత్యనారాయణ,కిరణ్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కవాడిగూడ, మార్చి 28: అస్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కవాడిగూడ డివిజన్ పరిధిలోని శెట్టి బలిజ సంక్షేమ భవన్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కవాడిగూడ కార్పొరేటర్ గోడ్జెల్ రచనశ్రీ, జాతీయ యువజన అవార్డు గ్రహీత చెక్కిలి మధు, స్థానికారోగ్య కేంద్రం సూపర్‌వైజర్ అమృత పాల్గొని కేక్‌కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మహిళా ఆర్థిక ప్రగతిని సాధించాలన్నారు. కార్యక్రమంలో అస్సా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బొట్టు రమేశ్, శ్రావణి, లావణ్య, మల్లిక, ఇందిర, నాయకులు జి.వెంకటేశ్, కుమార్‌గౌడ్, ఆశవర్కర్ సరస్వతి తదితర మహిళలు పాల్గొన్నారు.

మహిళా సదస్సుకు ఆహ్వానం

తెలంగాణా వంజరి సంఘం లాలాపేటలో ఈనెల 31వ తేదీన నిర్వహించే మహిళా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు సంఘం నేతలు శుక్రవారం సికింద్రాబాద్ టకర బస్తీలోని పద్మారావుగౌడ్ నివాసంలో కలిసి ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కాలేరు నరేందర్, కాందారి వెంకేశం, అమరేందర్, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

– సికింద్రాబాద్, మార్చి 28

కళల పరిరక్షణ అందరి బాధ్యత

అంతరించిపోతున్న కళలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఈ.పురుషోత్తం అన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా శుక్రవారం త్యాగరాయగానసభలో భక్తి సాహిత్య సాంస్కృతిక అధ్యయన కేంద్రం ఓయూ ఆధ్వర్యంలో పదవీ విరమణ తర్వాత తిరిగి నాటకాన్ని ప్రేక్షక రంజకంగా నిర్వహించారు. రంగస్థల నటుడు ప్రదీప్ కుమార్ తెలుగు అనువాదం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య పురుషోత్తం కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో కోట్ల హనుమంతరావు, డాక్టర్ చంద్రశేఖర్, నాట్య గురువు వెంకటాచారి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

– ముషీరాబాద్, మార్చి 28

ముంబై కేంద్రంగా నగరంలో డ్రగ్స్ దందా

- రూ.1.70 లక్షల విలువైన 27.51 గ్రాముల ఎండీఎంఏ పట్టివేత
- నలుగురి అరెస్ట్

ఫరా చేసిన నిందితుడితోపాటు కొనుగోలు చేస్తున్న ఇద్దరు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.54లక్షల విలువ చేసే 24.10గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఏసీ అనిల్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్న సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్ఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున్, కానిస్టేబుళ్లు కరణ్, శ్రీకాంత్, సాయికుమార్, గోపాల్,ప్రసాద్, నవీన్, తరుణిలను ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

మల్కాజిగిరిలో....

బెంగళూరు ప్రాంతానికి చెందిన లిఖిత్, హరికృష్ణ వృత్తి రీత్యా డ్రగ్స్ దందా జరుపుతూ నగరానికి డ్రగ్స్ సరఫరా చేస్తారు. ఈ క్రమంలో బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకుని నగరానికి చేరుకున్న లిఖిత్, హరికృష్ణ శుక్రవారం ఉదయం మల్కాజిగిరి ఆర్.కె.నగర్ ప్రాంతాల్లో స్వాధీప్ అనే వ్యక్తి విక్రయిస్తుండగా.. ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు జరిపి డ్రగ్స్ కొనుగోలు చేసిన స్వాధీప్‌ను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.16వేల విలువజేసే 3.39 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌తోపాటు ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, డ్రగ్స్ విక్రయించిన నిందితులు పరారవ్వడంతో వారిపై కేసులు నమోదు చేశారు.

4న నవ్య వసంతోత్సవం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఖజానా, లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర, విజయకుమార్

చిక్కడపల్లి, మార్చి 28: విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని నవ్య నాటక సమితి, నవ్య సాహితీ సమితిల సంయుక్తాధ్వర్యంలో ఏప్రిల్ 4 శుక్రవారం తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్.టి.ఆర్. కళామందిరంలో నవ్య వసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్త నిష్టల సుధామాల తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లిలోని నవ్యనాటక సమితి కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ వసంతోత్సవం కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య ఫణీంద్ర రచించిన శ్రీరామాయణతారావళి దృశ్య కావ్యం ఆవిష్కరణ, ప్రముఖ కవులచే ఉగాది కవిసమ్మేళనం, అనంతరం 'కళారత్న' మాధవిమూల బృందంచే వాసంతిక' కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రధానాంశాలుగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ్య సాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, ప్రముఖ నృత్యగురువులు డా. ఇందిరా హేమ, నిష్టల సుధామాల, శ్రీమణి వల్లూరి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు సదవకాశం

ఆర్ఆర్‌బీ గ్రూప్ డీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

కంటోన్మెంట్, మార్చి 28: నిరుద్యోగులకు ఉచితంగా రైల్వేలో ఉద్యోగ శిక్షణలు అందించేందుకు రాంకీ ఫౌండేషన్ చైర్మన్ మువ్వా రాంరెడ్డితో పాటు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్(పీసీఎఫ్)ముందుకొచ్చిందని పీసీఎఫ్ చైర్మన్ ప్రొఫెసర్ లక్ష్మికుమారి, గద్దె భాస్కర్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు గ్రూప్-డీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరులో ఉచిత వసతి, భోజన సదుపాయంతో శిక్షణలు అందించనున్నారు. దీంతో భాగంగా రాంకీ ఫౌండేషన్, పీసీఎఫ్‌తోపాటు శిక్షణ సహకారాన్ని శ్రీధర్ సీసీఎస్ అందించనున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలోనే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు గ్రూప్-డీ ఎలిజిబుల్ పరీక్షను ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎలిజిబుల్ పరీక్ష రాసేందుకు నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వచ్చే నెల 3వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు గ్రూప్-డీ ఎలిజిబుల్ పరీక్ష సంబంధించి 100 మార్కులకు గాను 90 నిమిషాల పాటు సమయం ఉంటుందన్నారు. పరీక్షలను తెలంగాణాలో వనపర్తి, హైదరాబాద్, అమీర్‌పేట్, దిలుసుఖ్‌నగర్, ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, విజయనగరం, వైజాగ్, విజయవాడ, కర్నూల్‌లలో ప్రవేశ పరీక్షలను నిర్వహించి ఉద్యోగార్థులను ఎంపిక చేయనున్నారు. ఆసక్తి ఉన్న వారు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ టెలీగ్రామ్ గ్రూపును ఫాలో కావాలని సూచించారు.

టెక్ మహీంద్రా స్మార్ట్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ

బన్సీలాల్‌పేట్, మార్చి 28: అస్సా, టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ శిక్షణా కేంద్రంలో ఉచిత నైపుణ్య శిక్షణా కోర్సును ప్రారంభిస్తున్నామని స్మార్ట్ శిక్షణా కేంద్రం మేనేజర్ షేక్ మౌలా అన్నారు. బస్తీలో నివసించే పేద, మధ్య తరగతికి చెందిన పదవ తరగతి పాసై, ఇంటర్, డిగ్రి పాస్ లేదా ఫెయిల్ అయిన 19 నుంచి 27 ఏండ్లు ఉన్న యువతీ యువకులకు 3నెలల పాటు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్, టైపింగ్, ఇంటర్నెట్, రిటైల్ రంగాల్లో ఉచిత శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే బ్యాచ్‌లలో ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెల్:91549 90133, 84980 89786లో సంప్రదించాలని కోరారు. గాంధీ దవాఖాన ఎదురుగా యాక్సిస్ బ్యాంక్ సమీపంలో ఎవర్‌గ్రీన్ కమ్యూనిటిహాలులో నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

బాలల రక్షణ, సంరక్షణలో కలిసి పని చేయాలి

అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతోనే బాలల రక్షణ సాధ్యం

సమన్వయ సమావేశంలో వివిధ జిల్లాల ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

మారేడ్‌పల్లి, మార్చి 28: ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమన్వయ సమావేశం శుక్రవారం సికింద్రాబాద్‌లోని హస్ భవన్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హైదరాబాద్ జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, రంగారెడ్డి, జిల్లా కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ శ్యాంసుందర్‌రెడ్డి, నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ, యూని సెఫ్ ప్రతినిధి సోనికుట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలల అక్రమ రవాణా చట్టం, బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ సంబంధించిన వివిధ చట్టాల గురించి చర్చించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలల రక్షణ కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి సమన్వయంతో పని చేసి, ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు సూచించారు. ఆశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌లు రాజిరెడ్డి, నరేందర్, చింత కృష్ణ, నబి, ఆశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజ, ఫౌండేషన్ రాజేంద్రప్రసాద్, ఆశ్రయ్ డైరెక్టర్ నవీన్‌రాజ్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికార్లు శ్రీనివాస్, ఇంతియాజ్, వెంకటేశ్వర్లు, యూనిసెఫ్ అధికారి డేవిడ్, కబీర్, వసంత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటక ఉత్సవాలు



కళాకారులకు పురస్కారాలు అందించిన జగన్మోహన్‌రావు

ముషీరాబాద్, మార్చి 28: శ్రీరామకృష్ణ నాట్య మండలి ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా పద్యనాటక వైభవాలు పేరిట నాటక ఉత్సవాలు నిర్వహించారు. చిక్కడపల్లి త్యాగరాయగానసభలో పాండవ ఉద్యోగం, చింతామణి నాటకం ప్రేక్షక రంజకంగా నిర్వహించారు. అనంతరం పలువురు రంగస్థలం నాటులకు శ్రీరామకృష్ణ నాట్యమండలి ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ జగన్మోహన్‌రావు పురస్కారాల అందించి సత్కరించారు. తడక మల్ల రామచంద్రరావు, వేటూరి హరినాథ్, దేవనాదసూరి పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.సూర్యప్రకాశ్, గంధం రాజేశ్వరి, జె.శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు రామేశ్వర్ గౌడ్, లింగాని శ్రీనివాస్, మజీద్ కమిటీ నిర్వాహకులు

అడ్డగుట్ట, మార్చి 28: మజీద్-ఈ-నూరాణి వద్ద గురువారం సాయంత్రం ముస్లిం మత పెద్దల, మజీద్ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ నాయకులు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తనయుడు రామేశ్వర్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని మతాల పండుగలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ విందులో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, మహ్మద్, ఎల్లయ్య, అమర్ బాన్సోడె, దేవయ్య, కిట్టు, మోహన్, మల్లేశ్, మజీద్ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రంజాన్ చీరలు పంపిణీ



ముస్లిం సోదరీమణులకు రంజాన్ చీరలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసిన్ తదితరులు

బొల్లారం, మార్చి 28:కంటోన్మెంట్ రెండో వార్డు పరిధిలోని రసూల్‌పురా వల్లభాయ్ పటేల్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో శుక్రవారం పేద ముస్లింలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేశారు. పేద ముస్లిం సోదరీలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మహ్మద్ యాసిన్, మహ్మద్ అబ్బు, యాకూబ్, జంగిలి రాజు, అఖిల్, అన్వర్, అక్రమ్, సాజిద్, ఇంతియాజ్, హుస్సేన్, హర్షద్, హఫీజ్, అల్లావుద్దీన్, ఫారూఖ్, తబ్రెజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా జల సంరక్షణ చేయాలి

చిక్కడపల్లి, మార్చి 28: బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, మార్పు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జల సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ జలమండలి బాగ్‌లింగంపల్లి సెక్షన్ మేనేజర్ జీవ నోజ్యోతి మాట్లాడుతూ.. జల సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ బి శ్రీధర్, కుమారస్వామి ఉమెన్స్ వింగ్ కో-ఆర్డినేటర్ నూనె స్వప్న, మార్పు సొసైటీ కోఆర్డినేటర్స్ స్వప్న అశోక్, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొ